Postal Regd. No. VSP-142/07-09

**✶ యేసుక్రీస్తు అందరికీ ప్రభువు**

*CHRISTAVANAADU Telugu Fortnightly*
*Circulated in Andhra Pradesh*

*HEAD OFFICE : 17-108, SANJAY GANDHI COLONY, HANUMANTHAVAKA JUNCTION, BEHIND DURGA TEMPLE, VISAKHAPATNAM - 40*

RNI APTEL /2006/17980
*e-mail : christavanaadu1@yahoo.co.in.*

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం   సంపుటి : 1   సంచిక : 22   ఎడిటర్ : **వై. కనకరాజు**   2007 జూలై 1-15   పేజీలు : 8   వెల : రూ. 5/-

**✶మహోన్నతుడైన దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచు, ఎవరిని స్థాపింపగోరునో వారిని స్థాపించుననని....**

*ప్రియమైన దేవునివారలారా !*

*లోకంలో ప్రజాప్రయోజనాలకై పాటుపడి సాధించినవారినెందరినో ఉన్నతులుగా గుర్తిస్తాం. వారి జీవితాలను పాఠ్యాంశాలుగానూ బోధింపజేస్తున్నాం. ఇదే కోవలో ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి ఆలోచించినా, తెలుసుకున్నా, ఆయన మనకు మహోన్నతునిగా అగుపిస్తారు. నేటి వరకు ప్రపంచంలో ఉన్నతమైన వారిగా గుర్తించబడినవారనేకులలో ప్రభువైన యేసుక్రీస్తుదొక ప్రత్యేకశైలి. ఆయన లోకాన జన్మించుట మొదలుకొని సమాధి చేయబడి మూడవ దినాన తాను చెప్పినట్లుగా లేచి అనేకులకు అగుపడి పరలోకానికి ఆరోహణమగువరకు అన్నియును ఆశ్చర్యకరంగా కనబడతాయి. వాటిని గూర్చి ఎందరో చరిత్రకారులు, పరిశోధకులు, విమర్శకులు తమకు తోచినవిధంగా వ్రాశారు. యేసుక్రీస్తుకు ముందు తరువాత చరిత్రకారులు వ్రాసిన రాతలు బేరీజు వేసుకుంటూ సరిచూసి పరిశోధించినవారును నేడు లోకాన అధికంగానే కనబడుతున్నారు. ఎవరేం వ్రాసినను వాటన్నింటిని అధిగించు రీతిలో బైబిలు ఉండి స్పష్టంగా తన ఆధిక్యతను నిరూపించుకుంటుందని బైబిలు పండితులెందరో సాక్ష్యమిస్తున్నారు.*

2లో...

*✶రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము*




ప్రభువైన యేసుక్రీస్తును మహోన్నతునిగా అభివర్ణిస్తూ....

**మినిస్ట్రీలు చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?**



కె.ఎ.పాల్ × కాంగ్రెస్



7లో...


**ఉపరాష్ట్రపతి పదవికి త్రికోణ పోటీ**

6లో...

**సంఘపెద్దలు గెద్దలా...? పాస్టర్లు పాలెగాళ్లా...?**

**చాకిరేవు**

5లో...



**దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం**

3లో...




## రాజీవ్ ఉద్యోగశ్రీ ద్వారా 5 లక్షల ఉద్యోగాలు

*క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం రాజీవ్ ఉద్యోగశ్రీ సొసైటీ పేరుతో కొత్తసంస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందుకు సంబంధించిన జీవో నెం.65 ను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండు సంవత్సరాలలో 10 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఉద్యోగాలన్నీ ప్రైవేట్ సెక్టార్‌లోనే కల్పిస్తారు. ఇందులో 5 లక్షలు ఉద్యోగాలు ఐటి సెక్టార్‌లో కాగా మిగతా 5 లక్షలు ఇతర సెక్టార్‌లలో కల్పిస్తారు. అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లోను, ఉపాధి కేంద్రాలలోను కంపెనీల్లో ఖాళీ వివరాలను తెలియజేసే నివేదికలుంచుతారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారానే వీటి నియామకం జరుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నియామకాలకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లా కలెక్టర్లు, సిఇఓలు, జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు.*

*జిల్లా కలెక్టర్ జిల్లాలో ఉద్యోగవకాశాలు ఏ విధంగా ఉన్నాయన్న దానిపై సమగ్ర సర్వే జరిపించాల్సి ఉంటుంది. అలాగే యాజమాన్యంతో మాట్లాడి నిరుద్యోగులకు ఉద్యోగం ఇప్పించాల్సిన బాధ్యత కూడా పూర్తిగా కలెక్టర్‌లదే. ప్రతిజిల్లాలో 25 వేల ఉద్యోగాలు, ఐటి సెక్టార్‌లో మరో 25 వేల ఉద్యోగాలను కలెక్టర్‌లే గుర్తించి నిరుద్యోగుల చేత భర్తీ చేయాల్సి ఉంటుంది. పదవతరగతి పాసయినా, ఫెయిల్ అయినా అర్హమైన ఉద్యోగాలను చూపించాలి. అలాగే ఐటిఐ, పారామెడికల్, డిప్లొమా హోల్డర్స్, టీచర్స్, డ్రైవర్లు, మెకానిక్‌లు అన్ని రంగాల్లోని వారికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలని*

2లో...

## 'లైఫ్‌లైన్' రైలు ప్రారంభం



క్రైస్తవనాడు ప్రతినిధి, న్యూఢిల్లీ: దేశంలోని మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు రైలు వైద్య సేవల్లో భాగంగా యుపిఎ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఓ కొత్త అస్పత్రిరైలును ప్రారంభించారు. భారత రైల్వేలు, ఓ స్వచ్ఛంద సంస్థ ఇంపాక్ట్ ఇండియా ఉమ్మడి ప్రాజెక్టు అయిన అయిదు కోచ్‌ల ఆస్పత్రి రైలు 'ది న్యూ లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్'లో అధునాతనమైన ప్రధాన ఆపరేషన్ థియేటర్ మెడికల్ స్టోర్, ఓ కార్యాలయం, ఆరు పడకల పోస్ట్ ఆపరేటివ్ వార్డు ఉన్నాయి. ఆస్పత్రి రైలుకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం సోనియా మాట్లాడుతూ ఈ రైలు సౌకర్యం పేదలకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేమంత్రి లాలూప్రసాద్ కూడా పాల్గొన్నారు.

**✶ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

*(మొదటి పేజీ తరువాయి...)*

*బైబిలును బట్టి ప్రభువైన యేసు క్రీస్తును గూర్చి సంపూర్ణంగా తెలుసుకుంటున్న వారెందరో ఆయనకు సాక్షులుగా మారి, నేడు క్రైస్తవులుగా పిలువబడుతున్నారు. వారందరికి ఆయన "మహోన్నతుడు"గానే అగుపడతారు. బైబిలునందున్న ప్రభువు మాటలు, చేతలు విన్నవారికి, చదువువారికి ఆశ్చర్యంగానే కబడతాయనుటలో ఎటువంటి సందేహము లేదు. ఎందుకంటే అంతకుమునుపు గాని తరువాత గానీ అటువంటి ఉన్నతమైన మాటలు, చేతలు గలవారిగా చరిత్రలో మరెవ్వరూ గుర్తించబడలేదని సులువుగా తెలుస్తుంది. కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తును ఉన్నతునిగా భావించుట కంటే మహోన్నతునిగానే భావించుటకు క్రైస్తవులు ఇష్ట పడతారు. ఎందరో లోకాన ఉన్నతులవచ్చు గానీ మహోన్నతుడు ఒక్కరే! ఈ విషయంలో ప్రభువైన యేసుక్రీస్తు ఎందరో శకనిర్దేశకులను త్రోసిరాజని తన పేరున క్రీస్తుశకం ఏర్పరచుకున్న విధానం ఆలోచిస్తే అందరికినీ ఆశ్చర్యం కలిగిస్తుందనుటలో ఎటువంటి సందేహమును కానరాదు.*




*ప్రపంచ ప్రజలందరును ఏకగ్రీవంగా క్రీస్తుశకం ఆమోదించుటలోనే ఆయన మహోన్నతత్వం కనబడుతుంది.*

*అన్ని నామాల కంటే పై నామం మనందరి తండ్రియైన దేవుడాయనకు అనుగ్రహించాడని బైబిల్లో వ్రాయబడిన లేఖనం ఇవ్విధంగా నెరవేరిందని క్రైస్తవులు తలుస్తూ, దాన్ని ప్రవచన నెరవేర్పుగా భావిస్తారు.*

*(వచ్చే సంచికలో...)*

## భారత్-అమెరికా అణు ఒప్పందానికి
# కేబినెట్ ఆమోదముద్ర

క్రైస్తవనాడు ప్రతినిధి, న్యూఢిల్లీ: భారత్, అమెరికాల మధ్య కుదిరిన అణు ఒప్పందానికి కేంద్ర కేబినెట్, పొలిటికల్ అఫైర్స్ కేబినెట్ కమిటీ (సెక్యూరిటీ) బుధవారం ఆమోదముద్ర వేశాయి. భారత్ లేవనెత్తిన అంశాలపై ఇటీవల వాషింగ్టన్‌లో ఇరు దేశాలకు చెందిన జాతీయ భద్రతా సలహాదారుల నేతృత్వంలో ఉన్నత స్థాయి చర్చలు జరిగిన విషయం తెల్సిందే. ఇందులో భారత్ లేవనెత్తిన యురేనియం రీ ప్రాసెస్సింగ్, దేశ భద్రతకు ముప్పు వాటిల్లే పక్షంలో అణు పరీక్షలు నిర్వహణ, తదితర అంశాలపై ఇరు దేశాల ప్రతినిధులు ఓ అవగాహనకు వచ్చారు. దీనిపై ఓ నివేదికను కూడా ఎం.కె.నారాయణ్ ప్రభుత్వానికి సమర్పించారు. దీనిపై చర్చించిన కేంద్ర కేబినెట్ (భద్రత) ఆమోదముద్ర వేసింది.

ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ, రక్షణ శాఖ మంత్రి ఏ.కె.ఆంటోనీ, హోం మంత్రి శివరాజ్ పాటిల్, సీనియర్ మంత్రులు చిదంబరం, శరద్ పవార్, లాలు ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. సమావేశానంతరం విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ విలేకరులతో మాట్లాడుతూ ఇండో-యూఎస్ ఒప్పందంపై భారత్ లేవనెత్తుతున్న ఆందోళనలను అమెరికాకు వివరించామన్నారు. ఇరుదేశాల ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ముగిశాయని, వీటిపై సమావేశంలో చర్చించి ఆమోదం తెలిపినట్టు చెప్పారు.

ఇదిలా వుండగా వచ్చే నెల పదో తేదీనుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో లెఫ్ట్ పార్టీలు, ప్రతిపక్షాలు లేవనెత్తనున్న అంశాలపై ప్రధాని మన్మోహన్ సింగ్ వివరణ ఇవ్వనున్నారు. అయితే ఈ ఒప్పందంపై పూర్తిస్థాయిలో చర్చ జరగాలని యూపీఏ భాగస్వామ్య పార్టీలైన వామపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.

## డిప్యూటీ స్పీకర్‌గా కుతూహలమ్మ

క్రైస్తవనాడు ప్రతినిధి, హైదరాబాద్: శాసనసభలో డిప్యూటీ స్పీకర్‌గా చిత్తూరు జిల్లాలోని వేపంజరి కాంగ్రెస్ శాసనసభ్యురాలు జి.కుతూహలమ్మ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. శాసనమండలి చైర్మన్‌గా మహమ్మద్ జానీ కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# రాజీవ్ ఉద్యోగశ్రీ ద్వారా 5 లక్షల ఉద్యోగాలు

(మొదటి పేజీ తరువాయి...)

*ప్రభుత్వం కలెక్టర్‌లను ఆదేశించింది. మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్‌లోనే 2.5 లక్షలమంది ఉద్యోగులు అత్యవసరం ఉందని, మిగతా కంపెనీల్లో చూస్తే మొత్తంగా 4.5 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. శిక్షణ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐలను ఉపయోగించుకోవాలనీ ప్రభుత్వం సూచించింది. నిరుద్యోగ యువతలకు శిక్షణ ఇచ్చేందుకు శిక్షకులకు కూడా ఎంపిక చేయాలని, ఎన్‌జిఓలు, ఇందిరా క్రాంతిపథకం లాంటి వాటినుంచి వీరిని ఎంపిక చేయాలన్నారు. అన్ని పాలిటె క్నిక్‌లు, ఐటిఐలతో పాటు పారామెడికల్ కోర్సులకు సంబంధించి ఆసుపత్రులలో శిక్షణ ఏర్పాటు చేసుకోవచ్చని ఆ ఉత్తర్వు ల్లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, మహిళా నిరుద్యోగులకు ఇందులో ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. నిర్మాణ పనులకు సంబంధించి నేసనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా ఏటా 30 వేల మందికి శిక్షణ ఇవ్వవచ్చుని దీనిని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నది. రాజీవ్ ఉద్యోగశ్రీ సొసైటీ పేరుతో సంస్థను ఏర్పాటు చేయాలని దీనికి జిల్లాకో సిఇఓను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నది. ఈ మేరకు జిల్లాలోని నిరుద్యోగులను గుర్తించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించేవైపుగా గట్టిచర్యలు తీసుకోవాలని ప్రభుత్వం కలెక్టర్‌లను ఆదేశించింది.*

వశిష్ట
# యూనివర్సల్ మ్యారేజెస్
## క్రైస్తవ వివాహ వేదిక

అన్ని కులాల కన్వర్టెడ్ క్రిస్టియన్స్ సంప్రదించండి





43-11-15, బాబూ టవర్స్, సుబ్బలక్ష్మి కళ్యాణమండపం దగ్గర,
రైల్వేన్యూకాలనీ, విశాఖపట్నం - 16
ఫోన్ : 9392608090, 9247827225
0891-6523090

| హెడ్ ఆఫీస్ హైదరాబాద్ | బ్రాంచ్ ఆఫీస్ వరంగల్ |
| --- | --- |
| 1-9-286/2, బస్టాప్ దగ్గర, రామనగర్ గుండు, హైదరాబాద్-500044 ఫోన్: 040-27074090, 9393608090, 9247802007 | 2-5-305/ఐబి లేన్, నక్కలగుట్ట, హనుమకొండ, వరంగల్-506001, ఫోన్: 0870-3209080 9394608090, 93463 57360 |

## క్రైస్తవనాడు ప్రథమ వార్షికోత్సవ ప్రత్యేకసంచికలోప్రకటనల ధరలు

| బ్లాక్ & వైట్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
| --- | --- | --- | --- |
| ముందర పేజీ | ***** | 7,000/- | 4,000/- |
| మధ్య పేజీల్లో | 8,000/- | 4,500/- | 2,500/- |
| చివరి పేజీ | 12,000/- | 6,500/- | 3,500/- |

| కలర్‌లో | పూర్తి పేజీ | అరపేజీ | పావు పేజీ |
| --- | --- | --- | --- |
| ముందర పేజీ | ***** | 18,000/- | 10,000/- |
| మధ్య పేజీల్లో | 18,000/- | 10,500/- | 6,000/- |
| చివరి పేజీ | 24,000/- | 13,500/- | 9,000/- |

వివరాలకు
సెల్ నెం.9346960601, 9393121588, 9866113513

మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి. 6 నెలలు లేక సంవత్సర కాంట్రాక్టుకు "ప్రత్యేక రిబేటుకై" ఎడిటర్‌ను సంప్రదించండి.

**గమనిక**
✶ గుర్తువున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్‌లోనివి.

## క్రైస్తవనాడు పాత పేపర్లు మిస్సయిన వారికి అపూర్వ అవకాశం !

మొదటిసంచిక 2006 ఆగస్టు 20 నుండి 2007 జూన్ వరకు మొత్తం 20 క్రైస్తవనాడు పేపర్లు A-4 సైజ్ జెరాక్స్ కాపీలు అందమైన 'స్పైరల్ బైండింగు'తో లభించును. కావలసినవారు సంప్రదించండి. పోస్టేజీతో కలిపి రూ.400/- మాత్రమే. ఎం.ఓ. చేసి పొందండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

*కమిషన్‌పై మార్కెటింగ్ చేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించండి.*

*సెల్ : 9346960601*

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి :1 సంచిక : 22 జులై1-15, 2007

☆ ☆ ☆

## బహుజాగ్రత్త కలిగి జీవించాలి

ప్రియులైన దేవుని వారలారా!

నేడు లోకాన అనేక చోట్ల మత ఘర్షణలగుచున్నట్లు మనం వింటున్నాం, చూస్తున్నాం! మనదేశం వరకే తీసుకుంటే ఇక్కడెన్నో మతాలు, కులాలు, భాషలు అయినను అందరం కలిసే ఉంటున్నాం. ఉన్నంతలో మనమంతా హాయిగానే జీవిస్తున్నాం. జీవనవిధానంలో ప్రపంచదేశాలకు మనదేశం ఆదర్శవంతమైనదిగా కనబడుతుంది. జనసంఖ్యలో మనదేశం ప్రపంచంలో రెండవ స్థానం. అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం. ఎంతో ఘన చరిత్ర గల దేశంగా మనదేశం గుర్తించబడింది. ఇటువంటి శ్రేష్టత్వాలు ఎన్నో పుణికిపుచ్చుకుని బైబిలునందు హిందూదేశంగా వ్రాయబడివున్న ఈ దేశంలో మనల్ని జన్మింపజేసిన దేవునికి స్తోత్రములు. దేశంలో అక్కడక్కడ క్రైస్తవులు మతాలను మారుస్తున్నారని, ఈ మధ్య కాలంలో తరచుగా వినబడుతుంది. మతాలను మార్చుటకు వారెన్నుకున్న పద్ధతి ప్రజలకు రకరకాల ఆశలు చూపిస్తూ మభ్యపెడుతున్నారని. ఇదెంతవరకు నిజమో అందరూ ఆలోచించాలి. ప్రజలను మభ్యపెట్టి మతాలను మార్చవలసిన అవసరం నిజక్రైస్తవులకుండదు. బైబిల్లో క్రైస్తవుడని వ్రాయబడి ఉంది. క్రైస్తవుడంటే క్రీస్తును అనుసరించువాడని అర్థమిస్తుంది. క్రైస్తవాన్ని గూర్చి "మార్గమనే" బైబిల్లో వ్రాయబడివుంది. అది ఖచ్చితంగా ప్రకటించవలసిన బాధ్యత క్రైస్తవులమైన మనందరకు ఉందని గుర్తెరగాలి. అసలింతకూ ప్రజల్ని మభ్యపెట్టి మతాలు మార్చగలరా ఎవరైనా? అలా ఎవరూ మారుటకు ఇష్టపడరు. అలా ఎవరైనా మారినా వారెంతో కాలం క్రీస్తును అనుసరిస్తూ ఆయన "మార్గంలో" నిలువలేరు సుమా! ఇది నిజ క్రైస్తవులందరికీ తెలిసిన సంగతే! క్రైస్తవులమైన మనం దేశ సార్వభౌమత్వానికి భంగం కలుగని రీతిలో సువార్త చేయాలి. ఆ సువార్త విన్న వాళ్లలో అందరూ క్రీస్తును అంగీకరించకపోవచ్చును. అంగీకరించిన వారెవరైనా మనస్సు మారిన వారుగా లోకానికి కనబడాలి. మతం మార్చుకున్న వారిగా కనబడకూడదని గ్రహించాలి. మతాల్ని ప్రేమించువారెవరైనా పరమతాల్ని చులకనగానే చూస్తారని ఎక్కువశాతం వారి అభిప్రాయం. అందువల్ల క్రైస్తవులెవరైనా దేశఔన్నత్యాన్ని కాపాడుచూ అనేకులకు తమ జీవనవిధానం మాదిరికరంగా ఉండులాగున జీవించాలి. కాబట్టి మనం బహుజాగ్రత్త కలిగి జీవించుట అవశ్యం.

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.....మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

రాజు వై.కె.

**ఎడిటర్ ఫోన్ నెంబర్ మారినది... గమనించగలరు**
**సెల్ : 9346960601**

క్రైస్తవనాడులో ప్రచురించు బైబిలుకు సంబంధించిన ప్రతి వివరణ అనంతమైన దేవుని జ్ఞానంలో కొంతమాత్రమే. మరెక్కువ తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. మీ, మా క్రైస్తవనాడులో వివరణాత్మకంగా ప్రచురించుటకు అవకాశం ఇచ్చినవారిలో మీరు ఒకరై ఉండాలనే మా ఆకాంక్ష.

మీ అడ్వర్టైజ్‌మెంట్లు మొదలగువాటి విషయమై ఎడిటర్‌ను సంప్రదించగలరు.
ఎడిటర్ : వై.కె. రాజు, సెల్ : 9346960601

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.


10

| భూమిని గూర్చి శాస్త్రవేత్తలు..... | భూమిని గూర్చి దేవుని గ్రంథంలో..... |
|---|---|

## శాస్త్రవేత్తల మాట

బైబిల్ × సైన్స్


**460 కోట్ల ఏళ్ళ వయస్సు!**
**12,756 కిలోమీటర్ల వ్యాసం!**
**7 ఖండాలు!**
**192 దేశాలు!**
**650 కోట్ల జనాభా!**



ఇవన్నీ భూమి గురించిన నిజాలు! మరీ వేడిగా కాదు, చల్లగానూ కాదు. అందుకే భూమిమీద నీరు నిలిచి వుంది. మరీ చిన్నది కాదు, పెద్దది కాదు. దానివల్లే వాతావరణం నిండివుంది. అందుకే భూమిమీద జీవం పుట్టుకొచ్చింది. అదే భూమి గ్రహాల్లోకెల్లా ప్రత్యేకతను తెచ్చిపెట్టింది.

మనం ఎప్పుడూ అనుభవిస్తున్న ఆహారం, నీరు, గాలి, భూమి మీదే సాధ్యపడుతుంది. ఇటువంటి పరిస్థితులు మరే ఇతర గ్రహాల్లోనూ లేవని అంచనా. సూర్యుడి నుంచి మూడో స్థానంలో ఉన్న భూమి సుమారు **460** కోట్ల సంవత్సరాల కిందటే పుట్టిందని శాస్త్రవేత్తల భావన. మొదట్లో చాలా వేడిగా ఉండేది. కాలక్రమాన చల్లబడిందని చెప్తుంటారు. ఆ సమయంలోనే వాతావరణంలో ఉన్న నీటిఆవిరి ద్రవరూపంలోకి మారటం, భారీ వర్షాలు కురవటంతో భూమిమీద సముద్రాలు, నదులు, అరణ్యాలు ఏర్పడ్డాయి.

రాళ్ళతో నిండిన గ్రహాల్లో అన్నింటికన్నా భూమి పెద్దది. ఖండాలు,మైదానాలు, పర్వతాలు, నదులు, సముద్రాలు, ఎడారులు, హిమాలయాలు.....ఇలా రకరకాలుగా పైకి కనిపించేవన్నీ ఎనిమిది పెద్ద పెద్ద విడివిడి భాగాలపై ఉన్నాయి. వీటిని **"టెక్టోనిక్ ప్లేట్స్"** అంటారు. భూగర్భంలోని శిలాద్రవంపై ఇవన్నీ తెప్పల్లాగా మెల్లిగా కదులుతూ ఉంటాయి. మనగోళ్ళు పెరిగినంత నెమ్మదిగా అన్నమాట. ఇవి ఒకదాన్ని ఒకటి ఢీకొనడం వల్లనే పర్వతాలు ఏర్పడ్డాయి. భారతదేశం, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, అంటార్కిటికా లాంటి ప్రాంతాలన్నీ ఒకప్పుడు ఒక్క ఖండంగానే ఉండేవి. క్రమేణా ఇవి విడిపోయి, వాటిలో కొన్ని మళ్ళీ కలిశాయి.



భారతదేశం ఆసియాలో భాగమైంది ఇలాగే, ఆ రెండు భూభాగాలు ఢీకొనడం వల్లనే హిమాలయాలు పైకి ఉబికి వచ్చాయి. పరిమాణంలో పోలిస్తే సూర్యకుటుంబంలో భూమిది ఐదోస్థానం. మొత్తం **"12,756"** కిలోమీటర్లు వ్యాసంతో సూర్యుడి చుట్టూ సెకెండుకి **"27.79"** కిలోమీటర్లు వేగంతో తిరుగుతుంది. సూర్యుని చుట్టూ తిరిగి రావడానికి భూమికి **365.2425** రోజులు పడుతుంది. తన చుట్టూ తాను తిరగటానికి ఖచ్చితంగా **23 గంటల 56 నిముషాల 4.09 సెకెండ్లు.**

భూమిమీద కేవలం 30వంతులు మాత్రమే నేల. మిగతా అంతా సముద్రమే! ఈ కొద్ది నేలమీదనే మనతో పాటు జంతువులు, చెట్లు జీవిస్తున్నాయి. అన్ని గ్రహాల పేర్లు గ్రీకు, రోమన్ల పురాణాల నుంచి పుట్టుకొచ్చాయి గానీ భూమి పేరు మాత్రం అలాకాదు. ఇది పురాతన ఇంగ్లీష్, జర్మనీ భాషల నుంచి పుట్టింది.

(వచ్చే సంచికలో....)

-సేకరణ,వివరణ: వై.ఎల్. రవిరాజు

KSM
TRAVELS
(Abroad Services)
గల్ఫ్‌లో... ఉద్యోగావకాశాలు
D.No. 40-56-1, Sanjeevayya Colony, Near Logos Church, NH-5 Road, Waltair R.S., Visakhapatnam, A.P. Phone : 0891 - 2520714, Cell :98850 73965

ఎడిటర్ ఫోన్ నెంబర్ మారినది...
గమనించగలరు సెల్:9346960601

# మానవుల పట్ల దేవుని చిత్తం

**కుమారుడనగా ఎవరు?** అద్వితీయుడును, దేవుని ఏకైక ప్రియకుమారుడును మనకు అనుగ్రహించబడిన యేసుప్రభువే. పరలోకమందు తండ్రితో యుండుట మహా భాగ్యమని యెంచుకొనక తన్ను తాను తగ్గించుకొని అనగా సిలువ మరణం పొందునంతగా తగ్గించుకొని భూలోకమునకు వచ్చినవాడు, సిలువ వీరుడు, విజయశేఖరుడు లోక రక్షకుడు ఈయనే ప్రేమామయుడైన యేసుక్రీస్తు.

కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచుట అనే వాక్యములో మూడు ముఖ్యమైన మాటలు మనం చూస్తాము.

**కుమారుని చూచుట** : అనగా భౌతికమైన కళ్లతో చూచుట కాదు గాని ప్రతి ఒక్కరు వారి మనోనేత్రములు లేక ఆత్మ నేత్రములతో చూడటమని దీనర్థం. అలాంటి నేత్రములతో చూచినప్పుడు మనపట్ల ఎంతగా సిలువప్రానుపై కొరడాదెబ్బలు తిన్నాడో, ఎంతగా శ్రమపొందినాడో,ఎంత ఓర్చుకొని తన ప్రేమను చాటాడో మనకు కనబడుతుంది.

**విశ్వాసముంచుట** : నాయందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్యజీవము పొందును అని యేసుప్రభువు సెలవిచ్చాడు. ఆయన దేవుడని పాపములను క్షమించి, రక్షించువాడని ఎవరైతే విశ్వాసము కలిగివుంటారో, ఈ క్షణం చనిపోయినా నన్ను పరలోక రాజ్యములో యేసుప్రభువు చేర్చుకుంటాడనే పరిపూర్ణమైన విశ్వాసం ఎవరైతే కలిగివుంటారో వారు నిత్యజీవము పొందుతారు. అలాంటి విశ్వాసానికి ఆధారము క్రీస్తే (హెబ్రీ 12: 1,2), విశ్వాసము ద్వారానే క్షమాపణ (ఆదికాండము 10:43), అందుకొక ఉదాహరణ : లూకా7:37,47,50 ప్రకారం, ఒక పాపాత్మురాలైన స్త్రీ తన మనోనేత్రములతో ఆయనను చూచి (తెలుసుకొని), విశ్వసించి విస్తారంగా ప్రేమించి, ఆయన పాదాల మీద పడి క్షమాపణ కోరింది. అందుకే విస్తారమైన పాపములు క్షమించబడి రక్షణపొంది దేవుని చిత్తమై యున్న నిత్యజీవమునకు వారసురాలైనది. అలాగే లూకా 19:2,9 ధ్యానించండి. క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించి, దేవునిగా విశ్వసించి అట్టి రక్షణానందం, రక్షణ నిశ్చయతల్ని కల్గి జీవించాలి. అదే దేవుని చిత్తము.

**నిత్యజీవము పొందుట** :లోకములో ఆధ్యాత్మికంగా చూచినప్పుడు ప్రతిఒక్కరు వారివారి నమ్మకాన్ని బట్టి నిత్యమోక్షం పొందుటకు వెంట్రుకలు ఇస్తామని మ్రొక్కుబడి చేసుకోవడం, గుండు గీయించుకోడం, ఎంతో ధనము హెచ్చించి పుణ్యక్షేత్రాలకు తిరగడం, పూజలు చేయడం చూస్తాం. అలా చేసినా కూడా ఎన్నోసార్లు వారి కోరికలు తీరక నిరుత్సాహానికి గురై శాంతి లేక సమస్యలతో సతమతమై పోతుండడం మనం చూస్తుంటాం. అయితే మోక్షము చేరుటకు (లేక) నిత్యజీవము పొందుటకు బైబిలు మాత్రమే చక్కటి ఆధారము చూపిస్తుంది. మానవులకు ఇదొక గొప్ప భాగ్యం.

యేసుక్రీస్తు కలువరి సిలువ ప్రేమను, దైవత్వాన్ని మన మనోనేత్రములతో చూచుట ద్వారాను, ఆయన తమ పాపములు క్షమించు దేవుడని, స్వంత రక్షకుడని హృదయమందు (అంగీకరించి) విశ్వసించి, బాప్తీస్మము తీసుకొనుట ద్వారా నిత్య జీవము పొందుతారని అది యేసుప్రభువే మనకు చేసిన వాగ్ధానమని 1యెహాను 2:25లో సెలవిచ్చాడు. ఈ నిత్యజీవము మనకు దేవుడు ఉచితముగా ఇచ్చు బహుమానము. (Gift of God is eternal Life) అని రోమా 6:23 మరియు ఎఫెసి 2:8 వచనములను బట్టి ధ్యానించగలము.

**ఎవరు చూడాలి? ఎవరు విశ్వాసముంచాలి?**ఎవరు నిత్యజీవము పొందాలి? ఈ లోకములో కుల, మత, వర్గ, బేధమనేది లేకుండా మానవులుగా పుట్టిన వారందరూ బహు జాగ్రత్తగా వారి మనోనేత్రములతో చూడాలి. ఎందుకనగా ఈ యుగ సంబంధమైన దేవత (సాతాను) వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేసియున్నాడు. అందుకు హృదయాంతరంగములో తలంపుల ద్వారా పాపము చేస్తున్నాము. హృదయం బయట కూడా శారీరక పరమైన నిత్య జీవితములో పాపములు, దోషములు చేస్తున్నాము. గనుకనే యెషయా 59:1,2 ప్రకారము దేవుని చూడలేకపోతున్నాము. మన హృదయాలపైనున్న ముసుగును తొలగిస్తే ఆయనను చూడగలం. మన పాపపు ముసుగును తొలగించేది సిలువ వేయబడిన క్రీస్తు సువార్త మాత్రమే (1యోహాను 1:7) పాపములను కడిగేది క్రీస్తు రక్తము మాత్రమే. ఆ రక్తమే ఆశ్రయించి నిత్యజీవము పొందుటయే దేవుని చిత్తము. ఇంకా గమనిస్తే 1థెస్స 4:3 ప్రకారం పరిశుద్ధులగుటయే అనగా జారత్వమునకు సంతోషంగా ఉంటూ, ఎడతెగక ప్రార్థన చేస్తూ, ప్రతి విషయము నందు కృతజ్ఞతలు చెల్లించుటయే దేవుని చిత్తము.

ప్రియమైన పాఠకా ! ఇటువంటి దేవుని చిత్తాన్ని గ్రహించి జీవించినట్లయితే ధన్యుడవవుతావు. లేనియెడల నీ వెవరివైనా, ఎంత చదువుకున్నా, ఎంత ఆస్తివున్నా, ఎంత అందము వున్నా, ఎంత ఉద్యోగము వున్నా, ఎంత క్రైస్తవ నామము ధరించుకొన్నా సరే ఆత్మీయంగా దరిద్రుడవవుతావు. ఎందుకనగా క్రైస్తవనామము నీకు రక్షణ ఇవ్వలేదు, నిత్యజీవము అసలివ్వలేదు.

Christian name can not give solvation and Eternal life for you. Christian faith will give new and eternal life for you.

– పాస్టర్ మాదం భాస్కర్, కడప

## టి.వి. లో క్రైస్తవ ప్రసంగాలు

**ఆదివారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో పి. సతీష్ కుమార్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**సోమవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఆర్. సింగ్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో జట్సన్ అబ్రాహాము ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో పి. జోషి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**మంగళవారం**

ఈ-టి.వి 2లో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జోయల్ జశ్వంత్ గుమ్మడి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో యు.సోలోమోను ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జాషువా డాన్నియల్ ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
తేజ టి.విలో టి.డి. ప్రసన్న కుమార్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**బుధవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాన్ లాజసర్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో సుదర్శన్ పి.జ్యోతి ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
తేజ టి.విలో జోసెఫ్ కిషోర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**గురువారం :**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. ఎస్తేర్ రాణి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో క్రీస్తుజ్యోతి ఆశ్రమం (ఆర్.సి.ఎం) ఉదయం 6.00 నుంచి 6.30 గంటల వరకు
మా-టి.విలో పి.జె. స్టేఫిన్‌పాల్ ఉదయం 6.30 నుంచి 7.00 గంటల వరకు
తేజ టి.విలో ఎన్. జయపాల్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు

**శుక్రవారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు

**శనివారం**

ఈ-టి.విలో డి.జి.ఎస్ దినకరన్ మరియు పాల్ దినకరన్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జాయస్ మేయర్ ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
జడ్-టి.విలో జి. మోషేష్ చౌదరి ఉదయం 7 నుంచి 7-30 గంటల వరకు
మా-టి.విలో దైవవాక్కి (ముత్తంగి) ఉదయం 6 నుంచి 6-30 గంటల వరకు
మా-టి.విలో యజ్ఞమూర్తి వేణుగోపాల్ ఉదయం 6-30 నుంచి 7గంటల వరకు
తేజ టి.విలో జి. శామ్యూల్ ఉదయం 6 నుంచి 6-30 వరకు
తేజ టి.విలో జాషువా గూటాం ఉదయం 6-30 నుంచి 7 గంటల వరకు
విస్సా చానల్‌లో 7.00 నుండి 7.30 వరకు పి.జె.స్టీఫెన్ పాల్ 'దైవసన్నిధి'
ఈ-టి.విలో కె.ఎ. పాల్ ఉదయం 8-30 నుంచి 9 గంటల వరకు

'క్రైస్తవనాడు'లో
శుభాకాంక్షలు తెలుపు ప్రకటనలకు
రూ.300/-మాత్రమే!
(ఈ ప్రకటన సైజు)
మీ ప్రకటన ఆంధ్రాలో అనేక ప్రాంతాలవారికి తెలుస్తుందని గుర్తించండి!

మీటింగులు,
చర్చి ఫంక్షన్లు
తదితర అవసరాలకు క్లాత్/ డిజిటల్
బ్యానర్లకై సంప్రదించండి
జెసి అమృత ఆర్ట్స్
సెల్ : 9393121588



# చాకిరేవు



- ఎడిటర్

# సంఘపెద్దలు గెద్దలా...? పాస్టర్లు పాలెగాళ్లా...? (1)

## ప్రసిద్ధ సంఘాలనే వాటిలో జరుగుతున్నదిదేనా?

**✶ఎవడైననూ తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును?**

యావత్తు ఆంధ్రలో గల అనేక ప్రముఖ సంఘాలలో పెద్దలుగా పరిణింపబడుచున్న వారెందరో అనేక అక్రమాలకు పాల్పడుచున్నట్లు తెలుస్తుంది! సంఘపాస్టర్లు వారి యొక్క అడుగులకు మడుగులొత్తు వారిగా మారినట్లు బోగట్టా. అందుకారణంగా పాస్టర్లను పెద్దలు పాలెగాళ్ళగా చూస్తున్నట్లు సంఘ విశ్వాసుల్లోనే చర్చలు జరుగుచున్నాయని వినికిడి. సంఘపెద్దలు చర్చి బాగోగులు పట్టించుకోరని, సంపాదనా మార్గాల అన్వేషణలోనే మునిగి తేలుతుంటారని విశ్వాసులు బహిరంగంగానే చర్చలు జరుపుట నేడు అధికంగా

### రీమాబ్లెస్ సంఘం

వినబడుతోంది. సంఘపెద్దలుగా పిలువబడు వారెందరికో అసలు బైబిలు పరిజ్ఞానమే లేనట్లు తెలుస్తుంది. వారికే బైబిలు తెలియకపోతే ఇతరులకేం చెప్తారు. సువార్త సేవ జరుగుటెట్లు? ఆలోచించండి! సంఘపెద్దలు వారి పదవులు నిలబెట్టుకొనుటకు ఇచ్చే ప్రాధాన్యత, పడిన ప్రయాసల గూర్చి విశ్వాసులు కథలుగా చెప్పుకుంటుంటారు. చర్చిల్లో కార్యక్రమాలు ఏమిషతో ఏర్పాటు చెయ్యాలా అని ఆలోచిస్తూ వాటిని నెరవేర్చి సంబరపడుతుంటారని తద్వారా ధనాన్ని, జనబలాన్ని కూర్చుకొంటూ తమ ఆధిక్యతను చాటుతుంటారని తెలుస్తుంది. పెద్దలనెదిరించిన పాస్టర్లుకి తిలోదకాలిచ్చి

### మెథడిస్టు సంఘం

సాగనంపుతుంటారని అలా సాగనంపబడిన పాస్టర్లే అనేకచోట్ల సాక్ష్యమిస్తుంటారు. బైబిలును ఉన్నదున్నట్లుగా బోధించిన పాస్టరు విశ్వాసులచే ఘనపరచ బడతాడు. గాని పెద్దల అభిమానం కోల్పోతాడట! విశాఖలో నేడు ప్రముఖ సంఘాలనబడిన వాటి పెద్దల నిర్వాకం ఈ విధంగానే కనబడుతోందని తెలుస్తుంది. పెద్దల అడుగులకు మడుగులొత్తే పాస్టర్లు మాత్రం చర్చిలో దేదీప్యమానంగా వెలిగిపోతుంటారట! పొరపాటున వీరి బోధ పెద్దలకేమాత్రం బాధ కలిగించినా వీరి వెలుగు ఆరిపోతుంది. మరింకెప్పుడు ఆ సంఘంలో విశ్వాసులకు ఆపాస్టరు

### లూథరన్ సంఘం

కనబడడని, కొత్తపాస్టరు వస్తాడని విశ్వాసులే చర్చించుకొనుట మనం ఆలకించవచ్చు. సంఘం పరిచర్యను అనేకచోట్ల వ్యాపారంలా భావిస్తుంటారట పెద్దలు! సంవత్సరం పొడుగునా వీరి పదవులను నిలబెట్టుకొనుటకు రాజకీయాలు నడుపుతుంటారని తెలుస్తుంది. లోకంలో జరుగుచున్న రాజకీయాలకు, రాజకీయ నాయకులకు వీరేం తీసిపోరని భావించవచ్చు. వీరెంతసేపూ సంఘంలో ధనవంతులైన విశ్వాసులతో జట్లుకట్టి వారినాకర్షించుటకే ఇష్టపడతారని తెలుస్తుంది.

సంఘంలో బీదలు ఉన్నను వారిస్థితి తమకేమి పట్టనట్లు ప్రవర్తిస్తారని వినికిడి.

### సియోను మందిరం

సంఘాలు పేరుకు పెద్దవే కాని వాటిలో స్థానభ్రంశం చెందకుండా ఎన్నో ఏళ్ళు పదవులను పట్టుకొని వ్రేలాడే వీళ్ళు పెద్దలా? గెద్దలా? అనే ప్రశ్న నేడు ఆంధ్రా అంతటా ప్రముఖ సంఘాలనబడే చోట వీరిని గూర్చి వినబడ్తుంది. వీరు ఒకరికొకరు సహకరించుకుంటూ వేరెవ్వరికి సంఘంలో అధికారం దక్కకుండా బహు జాగ్రత్త పడతారని విశ్వాసులు చెప్తుంటారు.

(వచ్చే సంచికలో....)

**(సంఘాలు, వాటి సిద్ధాంతాలపై మీకున్న అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం)**

**ప్రియులారా! క్రైస్తవనాడు ప్రతినిధులు మీ సంఘాలకొస్తే తగు వివరాలిచ్చి సహకరించాలని కోరుతున్నాం! మీరిచ్చిన వివరాలవల్ల సేవలో అనేకులు మిమ్మును బట్టి పురికొల్పబడాలని ఆశిస్తున్నాం. దేవుని కార్యాలు లేని ఏ సంఘమైనా అదెంత పెద్దదైనా అందున్న పెద్దలు "లోకంలో" ఎంత ఘనులైనా క్రైస్తవనాడు "లేఖనాల ప్రకారం" ఎండగడుతుంది! ఎందుకంటే "క్రైస్తవులమైన మనకు" బైబిలే ప్రామాణికం కాబట్టి.**

## తెలుసుకుందాం!

- ❖ రోమన్‌ల దేవతారాధన ఎవరిని పోలి వుంటుంది-గ్రీకులు
- ❖ పురుషుని సంతానోత్పాదక శక్తికి అధిదేవతగా ప్రాచీన రోమన్‌లు ఏ దేవతను పూజించేవారు - జీనియస్.
- ❖ ప్రాచీన రోమ్ మత విధానంలో పొమోనా, సీరస్, పేలిస్, శాటర్మన్‌లు వ్యవసాయ దేవతలు.
- ❖ రోమన్‌ల విజయదేవత లేవి, యుద్ధ దేవత ఎవరు - జ్యూపిటర్ (వరుణదేవత).
- ❖ ప్రాచీన రోమన్‌లు తమ మత విధానంలో 'మినర్వా', 'డయానా' దేవతలను ఎవరి నుండి గ్రహించారు - ఎట్రుస్కన్‌లు
- ❖ వార్తలను పంపించే దేవతగా ప్రాచీన రోమన్‌లు ఎవరిని పూజించేవారు - మెర్క్యూరీ.
- ❖ స్త్రీలను రక్షించే దేవతగా ఎవరిని పూజించేవారు - జూనో.
- ❖ ప్రాచీన రోమన్‌లు తమ అక్షరమాలను రూపొందించు కోవడంలో ఎవరిని అనుసరించారు - గ్రీకులు.
- ❖ అన్ని విషయాలు మన మంచికే అన్నది ఎవరికి సంబంధించిన ప్రధాన విశ్వాసం - నెనెకా
- ❖ తన పద్యాలలో 'స్టాయిక్' ఎపిక్యురియన్ సిద్ధాంతాలను ప్రస్ఫుటం చేస్తూ రచనలు చేసినది ఎవరు - హోరస్
- ❖ ఆధునిక ప్రపంచానికి రోమన్‌లు అందించిన కానుకగా దేనిని పేర్కొనవచ్చు - లాటిన్‌భాష.
- ❖ మనము దేనినైతే 'చరిత్ర' అంటున్నామో, అలాంటి చరిత్రను మొదటి రచించినది ఎవరు - రోమన్‌లు.
- ❖ రోమన్ చరిత్రలో ప్రసిద్ధి పొందిన 'గాలిక్‌వార్స్, సివిల్‌వార్' రచించినది ఎవరు - జూలియస్ సీజర్
- ❖ రోమ్ చరిత్ర కారులలో అత్యంత ప్రసిద్ధి పొందిన 'లివీ' రచించిన గ్రంథం - హిస్టరీ ఆఫ్ రోమ్.
- ❖ 'రోమ్‌వాణి' అనే బిరుదు ఎవరికి ఉంది - ఎనియాడ్
- ❖ వర్జిల్ కావ్యాలన్నింటిలోకెల్లా అత్యంత ఉత్తమమైనదిగా చరిత్రకారులు దేనిని పేర్కొంటారు - ఎనియాడ్.
- ❖ కష్టాలలో ధైర్యంగా ఉండు, అవరోధాలను సాహసంగా ఎదుర్కో అయితే ఒక్కసారిగా సిరిసంపదలు వస్తే, విజ్ఞత ప్రదర్శించి నెమ్మదిగా సాగిపో' ఈ పదాలు ఎవరికి సంబంధించినవి - హోరస్.
- ❖ ఎనీడ్ లేదా ఎనియాడ్ కావ్యపు ప్రధాన ఇతివృత్తం - 'ఎనాస్' అనే ట్రాయ్‌కు చెందిన వీరుని సాహసయాత్రలు
- ❖ నాగరిక జర్మన్ తెగలకు సంబంధించిన గ్రంథం - జర్మేనియా
- ❖ రోమన్ నాటక కర్తలకు అత్యంత ప్రసిద్ధుడు - ప్లాటస్.
- ❖ అజాత శత్రువు తండ్రి ఎవరు - బింబిసారుడు
- ❖ పాటలీ పుత్రాన్ని నిర్మించినది ఎవరు - అజాత శత్రువు
- ❖ అజాత శత్రువు తర్వాత మగధను పాలించిన వారిలో ముఖ్యులు ఎవరు - నందులు
- ❖ చంద్రగుప్త మౌర్యుని పరిపాలనా కాలం క్రీస్తుపూర్వం 324-300
- ❖ మహాత్మాగాంధీ ఏ రోజున హత్యకు గురైయ్యాడు - 1948 జనవరి 30వ తేదీన
- ❖ పూర్ణస్వరాజ్ తీర్మానాన్ని ఆమోదించినది - 1929 సంవత్సరంలో
- ❖ ప్రపంచ చరిత్ర సంగ్రహ దర్శనాలను రచించినవారు - జవహర్‌లాల్ నెహ్రూ
- ❖ ఫార్వర్డ్ బ్లాక్‌ను స్థాపించినవారు - సుభాష్ చంద్రబోస్
- ❖ సర్దార్ వల్లబాయ్ పటేల్ ఏ సంవత్సరంలో జన్మించారు - 1875
- ❖ సుభాస్ చంద్రబోస్ ఎక్కడ జన్మించాడు - కటక్
- ❖ బార్డోలి కిసాన్ ఉద్యమాన్ని విజయవంతముగా నడిపించినవారు - సర్దార్ వల్లబాయ్ పటేల్
- ❖ బాపట్లలో జాతీయ వినోదశాలను స్థాపించినది ఎవరు - కొండా వెంకటప్పయ్య

-సేకరణ వై.ఎల్. రవిరాజు.

# శిలువ

– సైమన్ డేనీ



ఇంగ్లీషులో ''క్రాస్'' అంటారు. 'అడ్డంగా అని అర్థం. నిలువుగా వున్న ఒక కర్ర, గీత,రోడ్డు, నిలువుగా పాతిపెట్ట బడిన కర్రలు, అడ్డంగా మరో కర్రను బిగించడం మొదలైనవి అసలు అర్థాలు. లెక్కల్లో గుణకారానికి వాడే గుర్తు కూడా దీనికి చెందిందే. పూర్వీకులు బ్రతికున్న, నిలువుగా ఎదుగుతున్న చెట్టుమ్రానుకు, మరోకర్ర అడ్డంగా బిగించడమో, కట్టడమో చేసేవారు. యిది మొదటినుండి కూడా, అతి భయంకరమైన, క్రూరమైన, హీనమైన నేరాలు చేసినవారిని అంతక్రూరంగా హింసించి చంపడానికి వాడేవారు. అడ్డంగా కట్టిన కర్రమీద రెండుచేతులు చాచి త్రాళ్ళతో కట్టేవారు. నవీనయుగంలో ఉరి కంబానికి (అది కూడా శిలువ లాగే వుండేది) ముందుగా మార్గదర్శి అయిందది, ద్వితీయో 21,22,23 శపించబడినవారు మాత్రమే ఈ మ్రానుమీద వ్రేలాడిదీయించి చంపబడేవారు. కాని యేసుక్రీస్తును శిలువ వేసిన తరువాత ఈ శిలువకు మొట్ట మొదటిసారిగా అత్యంత గౌరవం ఏర్పడింది. యేసుక్రీస్తు మరణానికి, విశ్వాసానికి గుర్తుగా మూడో శతాబ్ధంలోనే ప్రజలు వారి గృహాల గుమ్మాలమీద ఈ గుర్తును వేసుకొనేవారు. కాన్స్టాంటైన్ చక్రవర్తి, ఈ శిలువగుర్తుల్ని బహిరంగస్థలాల్లో, రోడ్ల కూడలిలో, రాజభవనాలమీద, చర్చిలమీద నిర్మించడమే కాకుండా,ఈ గుర్తును చట్టరీత్యా కూడా ఆమోదించాడు. ఆయనకు వచ్చిన ఒక దర్శనం (కల)లో విజయానికి గుర్తుగా కనబడిందట. ఆ కాలంనుండి కట్టబడిన ప్రార్థన మందిరాలు (చర్చిలు) కూడా శిలువ ఆకారంలోనే పునాదులు వేసి కట్టేవారు. యిపుడు కూడాను ఈ శిలువ గుర్తును పూజించడం క్రీ.శ.326 లో మహారాణి హెలీనా "నిజమైన" శిలువను కనుగొనినపుడు మాత్రమే. శిలువకు సామాన్యమైన అర్థం.'జీవము, మారుమనస్సు పొందిన జీవము.'

ఈ క్రూరమైన శిలువను, క్రైస్తవ విశ్వాసులు వాడడం మొదలైన తర్వాత, దీని ఆకారంలో చాలా మార్పులు కల్గడమేకాకుండా, దానిని ఆభరణాలు, బేడ్జీలు, యుద్ధ పరికరాలు, జెండాలు, రాజముద్రలు, మిలిటరీవారు, మరి ముఖ్యంగా "క్రూసేడర్లు" చాలా ఎక్కువ ఈ శిలువ గుర్తును వాడేవారు. మహా గొప్ప భవనాలు, చారిత్రాత్మకమైన కట్టడాల్లో కూడా ఈ శిలువ ఆకారాలు చోటుచేసుకున్నాయి. ఈ విధంగా ఒక్కోపనికి, ఒక్కో అవసరానికి తగినట్లుగా పేర్లు కూడా పెట్టుకున్నారు.

**శిలువలో రకాలు :**

1. కల్వరి శిలువ – ఈ శిలువకు క్రిందిభాగంలో మూడు మెట్లుంటాయి, 2. లాటిన్ శిలువ – సరియైన కొలతలతో తయారు చేయబడినది – యేసును శిలువ వేసింది ఇటువంటిదాని మీదే, 3. టౌ శిలువ – గ్రీకుభాషలో "టౌ" అనే అక్షరం = ఇంగ్లీషులో "టి" ఆకారంలో వుండే శిలువ – పరిశుద్ధడైన ఆంతోని శిలువ – శిలువ గర్తుల్లో అతి ప్రాచీనమైనది, 4. లోరేన్ శిలువ, 5. పితరుల శిలువ, 6. పరిశుద్ధుడైన అంద్రెయ శిలువ స్కాట్లాండు జాతి పరిశుద్ధుడు చనిపోయిన శిలువ, 7. పరి జార్జి శిలువ– ఇంగ్లాండ్ జాతి పరిశుద్ధుడు చనిపోయింది.

ఇంగ్లండ్ దేశాల పతాకాల మీద వుండే ఎర్రశిలువ యిదే, 8. పోపుల శిలువ – మూడు శిలువలు ఒకదానిమీద ఒకటి, 9. క్వాడ్రట్ శిలువ, 10. మాల్టీస్ శిలువ, 11. సోర్కడ్ శిలువ, 12. పేట్టే/ ఫార్మే శిలువ, 13. యెరూషలేము శిలువ, 14. ఫ్లూరి శిలువ.

**(వచ్చే సంచికలో...)**

## విశాఖలో సహకార బ్యాంకు ద్వారా విద్యార్థులకు పురస్కారాలు

సమాజంలో సహకార రంగం ద్వారా ప్రజల సంక్షేమ కార్యక్రమాలే ప్రధాన లక్ష్యంగా కృషి జరపవలసిన అవసరం ఎంతైనా వుందని జిల్లా సహకార అధికారి జి. అనంత శ్రీనివాస్ అన్నారు. నక్కవానిపాలెం వివేకానంద కల్యాణ మండపంలో ది విశాఖపట్నం కో–ఆపరేటివ్ బ్యాంక్, మెరిట్ విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలను అందజేసింది. పదోతరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్, ఐఐటి, ఎఐ, ఇఇఇల్లో 90 శాతం మార్కులు సాధించుకున్న విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమెంటోలు, మెడల్స్, నగదును బహూకరించారు.

బ్యాంక్ చైర్మన్ మానం ఆంజనేయులు మాట్లాడుతూ రెండేళ్ళ నుంచి బ్యాంక్ ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ కార్యదర్శి పి.వి.నర్సింహమూర్తి, వివిధ బ్యాంక్‌ల మేనేజర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపరాష్ట్రపతి పదవికి త్రికోణపోటీ

ఆగస్టు 10న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఎన్డీయే తరపున అభ్యర్థిగా రాజ్యసభ మాజీ డిప్యూటీ చైర్‌పర్సన్ నజ్మాహెప్తుల్లాను ఎంపికచేశారు. యుపిఎ వామపక్షాల అభ్యర్థిగా మహ్మద్ అన్సారీ రంగంలో ఉండగా, తృతీయఫ్రంట్ (యుఎన్‌పిఎ) అభ్యర్థిగా రషీద్ మసూద్ ఎంపికయ్యారు. ముగ్గురూ ముస్లిం అభ్యర్థులే కావడం విశేషం. గతంలో ఉపరాష్ట్రపతిగా ఇద్దరు ముస్లింలు హిదయతుల్లా, జాకీర్‌హుస్సేన్ పనిచేసిన విషయం విదితమే!

## 'వేటూరి' కి గౌరవ డాక్టరేటు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రముఖ సినీగేయ రచయిత వేటూరి సుందర రామ్మూర్తి కి గౌరవ డాక్టరేట్ ప్రకటించింది. వీరితో పాటు ప్రముఖ దళితకవి, సాహిత్య విమర్శకులు కత్తి పద్మారావు, చార్టడ్ అకౌంటెంట్, సంఘ సేవకుడు వడ్లమాని వెంకట సుబ్రమణ్యరవిలకు కూడా డాక్టరేట్‌లను ప్రదానం చేస్తారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ వి.బాల మోహన్‌దాస్ విలేకరులకు తెలిపారు. ఆగస్టు 3న జరిగే స్నాతకోత్సవంలో డాక్టరేట్‌లతో పాటు 19 పిహెచ్‌డిలు, వందమందికి ఎంఫిల్ డిగ్రీలు, 104 బంగారు పతకాలు ప్రదానం చేస్తారు.విశ్వవిద్యాలయ ఛాన్సలర్, గవర్నర్ రామేశ్వర ఠాకూర్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్య అతిథిగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ॥ కె.సి.రెడ్డిలు విచ్చేస్తారు.

RNI APTEL/2006/17980 "యేసుక్రీస్తు అందరికి ప్రభువు" –బైబిల్ Postal Regd. No. VSP-142/07-09

యేసుక్రీస్తును ఆశ్చర్యకరరీతిలో జ్ఞానయుక్తంగా వివరిస్తూ తక్కువ సమయంలో ఎక్కువ ప్రాచుర్యం మరియు కేంద్రప్రభుత్వం, పోస్టల్ రిజిస్ట్రేషన్ పొందిన మొట్టమొదటి పక్షపత్రిక.

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

e-mail: christavanaadu1@yahoo.co.in
y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక




ప్రియమైన దేవునివారలారా!

క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక పక్షపత్రిక ప్రారంభించబడి దిగ్విజయంగా మొదటి సంవత్సరం పూర్తిచేసుకోబోతుంది. కాబట్టి క్రీ॥శ॥ 2007 ఆగష్టు ద్వితీయార్థంలో తొలివార్షికోత్సవం సందర్భంగా క్రైస్తవనాడు ప్రత్యేకంగా రూపుదిద్దుకొంటుంది. క్రైస్తవనాడులో మీ ప్రకటనలేవైనా ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాలకు తెలుస్తాయి. ఇదొక ప్రత్యేకతగా గుర్తించబడింది. ఈ ప్రత్యేక వార్షికోత్సవ సంచికను మల్టీకలర్‌లో రూపుదిద్దుటకు మీ వంతు సహకారాన్ని మేము కోరుతున్నాం. మీ "వాణిజ్య ప్రకటనలు" "సంఘాల చరిత్ర, కార్యక్రమాలు" "సంస్థలు, సేవాకార్యక్రమములు" "దేశసౌభాగ్యానికి దోహదపడే అంశాలు" "సంస్థల వివరాలు, అధిపతుల వ్యక్తిత్వ, నాయకత్వ ఆధిక్యతలు" మొదలగునవేవైనా మాతో పంచుకొని, తద్వారా అశేషాంధ్ర క్రైస్తవనాడు పాఠకులకు తెలియజేయాలనే మా అభిలాషను ఆశీర్వదించాలని ఆశిస్తున్నాము. మీరు ఇవ్వదలుచుకున్న వివరాల కొరకు మీ పిలుపుకై మేము వేచియున్నామని గుర్తుంచుకుంటారని నమ్ముతున్నాం. ఈ ప్రత్యేక సంచికలో సమకాలీన విషయాలతోబాటు, బైబిలునందు అనేక ఆశ్చర్యకర సంగతులు, అంశాలు వివరించబడతాయి. బైబిలుపై మీకున్న సందేహాలు తీర్చుకొనుటకు సమయం తక్కువ వుంది. కాబట్టి మీకున్నటువంటి సందేహాలను మాకు వ్రాసి తగు జవాబు ప్రత్యేక సంచికలో పొందగలరు. ఆసక్తిగలవారు వెంటనే వ్రాయండి. యేసుక్రీస్తు కృప, దేవుని ప్రేమ, పరిశుద్ధాత్మ సహవాసం మనందరికిని తోడైయుండును గాక!

ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమపరచబడు నిమిత్తమును... మా కొరకు ప్రార్థించుడి –బైబిల్

సంప్రదించండి : 17–108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాగుడి వెనుక
హనుమంతవాక జంక్షన్, విశాఖపట్నం – 53040
9849134647, 9393121588, 9866113513

చదవండి! చదివించండి!! సహకరించండి!!!

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

# మినిస్ట్రీలు

## చేయవలసినదేమిటి? చేస్తున్నదేమిటి?

ధారావాహికం-14

- ఎడిటర్

✶ యెహోవానగు నేను నిన్ను మొత్తవాడనై యున్నానని నీవెరుగునట్లు నీయెడల కటాక్షముంచకయు కనికరము చూపకయు నుందును, నీ ప్రవర్తన ఫలము నీవనుభవింపజేసెదను



# కె.ఎ.పాల్ × కాంగ్రెస్



## బైబిల్ ప్రామాణికంగా ఒక సమీక్ష

## క్రీ॥శ॥ 2007 జూన్ నెల క్రైస్తవలోకంలో విస్మయం!

## ఘాటుగా స్పందించిన ప్రభుత్వం !!

## కె.ఎ.పాల్‌వాదనలను బలపర్చని, సమీకరించని క్రైస్తవులు?..

## పిచ్చిప్రేలాపనలుగా జమకట్టబడిన కె.ఎ.పాల్ వాదనలు

## క్రైస్తవులకిది తగునా? అని ప్రశ్నించిన విజ్ఞులైన క్రైస్తవులు

**✶ ఇదిగో దేవుని తనకు దుర్గముగా నుచుకొనక తన ధన సమృద్ధియందు నమ్మికయుంచి "తన చేటును" బలపరచుకొనినవాడు "వీడేయని" చెప్పుకొనుచు "వాని" చూచి నవ్వుదురు**

జూన్‌నెల 'క్రైస్తవనాడు'ల ద్వారా మీరు కొంత తెలుసుకున్నారని నమ్ముతున్నాం. ఈ వేదికపై కేవలం రాజకీయ మాటలే మాట్లాడారు. ఎందరో విశ్వాసులు చీదరించుకుని మధ్యలోనే సభాప్రాంగణాన్ని విడిచి వెళ్లిపోవుట నాడు అక్కడున్న మీడియాకు తెలిసిన సంగతే! ఎందుకిలా జరిగిందని తలచుకుని ప్రభువుకు లోబడాలని ఎందరో క్రైస్తవభక్తులు ఆంధ్రాఅంతటా బహిరంగంగానే చెప్తున్నారు.టి.వి.లో కొందరి మాటలు మీకు తెలియజేస్తున్నాం.

**ముందు ముందు రోజుల్లో క్రైస్తవులెలా మసలుకొని తనయెడల "భయభక్తులు" కలిగి ఉండాలో రుచి చూపించిన ప్రభువైన యేసుక్రీస్తు అని బహిరంగంగానే చర్చిస్తున్న భక్తిపరులైన క్రైస్తవులు. హెచ్చించిన దేవుడే పడద్రోయ సమర్థుడని భయం కలిగి జీవించాలని లేఖన పండితులైన వారి హెచ్చరిక!**

సంచికలోనూ తరువాయి సంచికల్లోనూ మీకు మరింత విస్తారంగా వివరిస్తాం. ఒక కె.ఎ.పాలే కాదు గానీ అటువంటి వారెందరో నేడు మీకును తారసపడే ఉంటారు. అటువంటి వారెవరైనా ఇకపైనైనా తమ బ్రతుకు కాలంలో తగ్గింపుధోరణిని అలవరుచుకోవాలి. ప్రభువును బలంగా ప్రకటించుటకు వారికి ప్రభువు కృపవల్ల వచ్చిన సంపదను వినియోగపరచాలి. వారికి వచ్చిన సంపదేదైనా ప్రభువు భక్తులు ఇచ్చిన విరాళాలేయని వారు గుర్తెరగాలి. విరాళాలతో తమ జీవితాలను భోగాలమయం చేయుట పాపమని గుర్తెరగాలి. అవి వారికి దేవునియందు పనిని, భారాన్ని పెంచాయని గుర్తించాలి. అంతేగానీ ఆ సొమ్ముతో విందులు, విలాసాలు, నగర నడిబొడ్డున మరియు ఊరు చివర్లో ఎకరాలకు ఎకరాలు స్థలాలు పోగేసుకొనుటకు కాదు. తద్వారా తమ దర్జాను వెలగబెట్టుటకు కాదు, ఒకప్పుడు మన స్థితేంటి? అని గుర్తుంచుకొని బ్రతకాలి. నేడు దేవుడెందుకు తమను లోకాన ఇంత గొప్పవారినిగా చేశాడని ఆలోచించుకోవాలి. దేవుడు ఒకనాడు మీరు తన సువార్త కొరకు పడిన భారాన్ని చూసి ఇచ్చారని తెలుసుకోవాలి. దేవుడు మనల్ని నమ్మినాడని గుర్తించాలి. నమ్మకద్రోహం చేయరాదు సుమా! దర్జాలు వెలగబెడుతున్న మినిస్ట్రీల వారెవరైనా నమ్మి ఇచ్చిన దేవునికి అనుకూలంగా బ్రతుకులను గడపాలి. ఒకప్పటి తమ స్థితిని పోలివున్న ఇప్పటిసేవకులకు సహాయమందించాలి. సువార్తను బలపరచాలి. అలా చేస్తారనే దేవుడు మీకిచ్చాడని గుర్తించాలి. అంతేగానీ దేవుని వల్ల ఇవ్వబడింది, అంతా తమ కొరకేయనుకొనుట అవివేకం. అటువంటి వారి పరిస్థితులను దేవుడు ఎలా మారుస్తాడో రుచి చూపించాడని తెలుసుకొనుటకు కె.ఎ.పాల్ జీవితమే ఒక సాదృశ్యం! నేడు కె.ఎ.పాల్ అంటే అనేకులకు అలుసని దానికి కారణం ఆయన అసందర్భ ప్రేలాపనలేనని క్రైస్తవలోకం కోడైకూస్తుంది జార్జిబుష్‌ను మూడు నెలల్లో దించేస్తానంటాడు. కాంగ్రెస్‌కు ఓటెయ్యొద్దంటాడు.... సిఎం రోశయ్య అయితే బాగుండునంటాడు... డి.శ్రీనివాసైనా ఫర్వాలేదంటాడు... సోనియాకు 2005లోనే వార్నింగిచ్చానంటాడు... రాజశేఖరరెడ్డి, సోనియాలే తనకు విదేశాల నుండి రావాల్సింది రాకుండా అడ్డుపడ్డారని చెప్తాడు. నామీద చర్య తీసుకుంటే దేవుని మీద చర్య తీసుకున్నట్లేనని టి.వి. ఇంటర్వ్యూల్లో చెప్పాడు. ఇవన్నియు అసందర్భ ప్రేలాపనలుగా కనబడనిదెవరికని వారు ప్రశ్నిస్తున్నారు. నిజమే కదా ఆధ్యాత్మిక నాయకులెవరైనా అనదగిన మాటలా ఇవి అన్పిస్తుంది. కె.ఎ.పాల్ & కె.డి.రాజులు ఏ సువార్త సభ ఏర్పాటుచేసినా లక్షలాదిగా తరలివచ్చే జనాన్ని చూసేవారు. అలాంటివారికి కాకినాడ సభ సిగ్గుపరిచిందనే చెప్పవచ్చు. కనీసం నాలుగువేలకు మించి విశ్వాసులు రాలేదని సభలకు వచ్చిన వారెవరికైనా తెలుస్తుంది. రాజకీయం మాట్లాడనని మీడియాకు చెప్పి

క్రీస్తురాజు (ముత్తంగి) : దేవుని మాట వినకుండా నీవు చెప్పు అలెలూయా, దేవునికి స్తోత్రము ఎవరికి కావాలి? ఏడ్చుకొని ఎల్లప్పుడు దేవుని అడుగుటకే నీ జీవితం ఉంటే ఏం లాభం? నీమీద వున్న దేవుని ఆశయం తెలుసుకుని చెయ్యి. అదే దేవునికి కావాలి. సేవ అంటే డబ్బు సంపాదించు అంగడి కాదు, పరలోకం సంపాదించుట కొరకని తెలుసుకోవాలి.

(వచ్చే సంచికలో...)

**ఎడిటర్ ఫోన్ నెంబర్ మారినది**

**గమనించగలరు**

**సెల్ : 9346960601**


**క్రైస్తవనాడు పత్రిక ద్వారా జరుగుచున్న దేవుని సువార్త, సేవా పరిచర్యలను గూర్చి ప్రార్థించండి.**

RNI APTEL/2006/17980





# బిషప్ డా॥ కె. జాన్‌పీటర్ వారి యుపిఎఫ్ టీముతో చాలా సాధారణంగా మాట్లాడుచూ చెప్పిన కొన్ని ఆధ్యాత్మిక వివరణలు... మనందరి ఆధ్మాత్మిక మేలు కోసం....



BIshop Dr. **K.JOHN PETER**
Founder & Director,
United Pastors Fellowship

"ఏ క్షణమైతే మనం రక్షణలోకి వచ్చామో అనగా పరలోక వారసత్వం పొందితిమో ఆ క్షణమే మన బయోడేటా సాతాను దగ్గరుంటుందని తెలుసుకోవాలి. ఆ క్షణం నుండే మనల్ని పడద్రోయుటకు సాతాను ప్రయత్నించునను సంగతి మనం తెలుసుకోవాలి. ఇది ఎంతో ప్రాముఖ్యమైనదని అనుక్షణం క్రైస్తవులమైన మనం గుర్తుంచుకొని దేవునియందలి భయభక్తులతో బ్రతకాలి."

"అపోస్తలుల బోధను విన్నవారందరూ ఏకాత్మ కలిగి సమిష్టిగా వున్నారు. ఆనాడు వారందరు అలా ఏకాత్మ కలిగి జీవించుట వలన దేవుని కార్యాలు బలంగా చేయగలిగారు. వారు సువార్తను అంతబలంగా ప్రకటించుచు ఆశ్చర్యకర కార్యాలను లోకానికి చూపుట వల్ల ప్రభువుకి మహిమగా వారు నేడు లోకాన మనందరిచే గౌరవించబడుతున్నారు. వారంత ప్రయాసపడుట వలనే సువార్త నేడు మనవరకు వచ్చింది. మనబోటి వారందరిని రక్షణలోనికి నడిపింది. ఇది చాలా గొప్పవిషయం. నేడు అనేకమంది బోధించువారిగా మాత్రమే ఉండిపోతున్నట్లు కనబడుతున్నారు. తమ బ్రతుకులలో అపొస్తలులు చూపిన మాదిరికరమైన క్రియలు చూపుటలేదేమో అనే భావన అధికశాతం వారిలో నెలకొనివుంది."

"నేటిదినాల్లో దేవుడు శక్తిని, బలాన్ని విడిచి ఆత్మచేత తన కార్యాలను చేయిస్తున్నారని స్పష్టంగా గ్రహించవచ్చు. ఆత్మకార్యాలు ఎంత ఉన్నతంగా ఉంటాయో మనము ఊహించలేము. ఆత్మ చేత జరిగిన కార్యం లోకంలో అందరికి స్పష్టంగా కనబడి ఘనపరచబడుతుంది."

"ఎవరి క్యారెక్టరునైనా ఎగతాళి చేయునట్లు మన మాటలుండరాదు. దొంగను దొంగలా చూస్తూనే ఉంటే కడవరకూ అలాగే చూచుట అలవాటుగా మారుతుంది. వారిని మంచిగా చూస్తూ అన్నివిధాలా సహకరిస్తే వారిలో గల చెడుగుణం విడిచిపెట్టే అవకాశం ఎక్కువ. తద్వారా వారు సంఘంలో గౌరవంగా బ్రతుకుటకు మార్గంవేసుకుంటారు. ఆ మార్గమే ఏదో ఒకనాడు వారికి గుర్తింపు తేవచ్చును. వారిని బట్టి మరికొందరు మారుటకు అవకాశం ఏర్పడుతుంది. లోకాన శాంతిసౌభాగ్యాలు వెల్లివిరియజేయు కార్యాల్లో మనమూ పాలిభాగస్తులమైయున్నామన్న ఆనందం మనకూ ఉంటుంది. ప్రభువు చూపిన ప్రేమను మన జీవితాలలో కూడా ఇతరకులకు కనబరచవచ్చు. ఆ విధంగా కూడా ప్రభువును మహిమపరచవచ్చని గ్రహించుకుందాము. యేసుక్రీస్తు యూదాపై కడవరకూ ఇదే ప్రేమను చూపారని గుర్తుంచుకుందాము. అదే క్రైస్తవ జీవిత లక్షణమని లోకానికి చాటాలి."

"దేవుడు తన కార్యాలు లోకాన జరుపుచున్నప్పుడు దానికి వ్యతిరేకంగా అన్పించునట్లు ప్రార్థించరాదు. దేవుని దూషించు స్థితికి మానవుల అజ్ఞానం వెళ్తే చూస్తూ ఊరుకోడు. తన దూతను పంపి లక్షా ఎనుబది వేల మందిని చంపించునపుడు మనం వద్దని ప్రార్థన చేయొచ్చా? కూడదు. ఎందుకంటే చావబడిన వారు దేవుని దూషించినట్లు బైబిల్లో వ్రాయబడింది. అదెంత మాత్రము క్షమార్హం కానేరదు. మన బ్రతుకులలో దేవుడు చేయు ఏ కార్యానికైనా ఎదురాడునట్లు మన ప్రార్థనలుండరాదని గ్రహించుకుందాం."

# 'క్రైస్తవనాడు' పాఠకులకు కృతజ్ఞతాపూర్వక వందనాలు

ప్రియులారా! **క్రైస్తవనాడు** పక్షపత్రిక స్థాపించి మొదటి సంవత్సరం ముగింపులోకి వచ్చేశాం! ఇంతవరకూ మీరు చూపిన ఆదరాభిమానాలను మేము మరువలేము. మీరు **క్రైస్తవనాడు** కొరకు వెచ్చించిన ప్రతి రూపాయి పత్రికాభివృద్ధి కొరకును, దేవుని సువార్త కొరకును వాడబడుతున్నది. ప్రభుసేవా కార్యక్రమాలు మేము ఈ సంవత్సర కాలంలో ఎన్నో జరిగించామంటే దానికి కారణం మీ ప్రోత్సాహమేనని మరొక మారు తెలియజేస్తున్నాం. మీరిచ్చే ప్రతి చందా పత్రిక అవసరాలకు పోను మిగిలింది సువార్తా కార్యక్రమాలకు ఉపయోగిస్తూ ప్రభుసేవలో మిమ్ములను పాలిభాగస్తులను చేయు భాగ్యం ప్రభువు **క్రైస్తవనాడు** ద్వారా మాకిచ్చినందుకు దేవునికి స్తోత్రములు. మీ మీ సంస్థల, వ్యక్తిగత శుభాకాంక్షలు తెలియజేసి **క్రైస్తవనాడు**ను మరింత బలపర్చాలని ఆశిస్తున్నాం. మొదటి వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆగస్టు ద్వితీయార్థ సంచికగా వస్తుంది. ఆ పత్రిక ప్రభువును మరింత ఘనపర్చువిధంగా ఉండాలని భావిస్తున్నాము. అందునిమిత్తము పాఠకులైన సహోదరులందరూ ప్రార్థించాలని ఆశిస్తున్నాం! ప్రార్థిస్తారు కదూ...!

**- మీ ఎడిటర్**



*Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601, E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*